# VIADUCT

## గౌ. ముఖ్యమంత్రి గారి ప్రసంగాంశాలు

### అందరికీ నమస్కారం

- ప్రభుత్వ అంతిమ లక్ష్యం ప్రజలంతా హాయిగా, ఆనందంగా జీవించే సమాజాన్ని ఏర్పర్చడం. ఇందుకోసం దార్శనిక లక్ష్యాలను (Vision Goals) నిర్దేశించుకోవటం. అటువంటి లక్ష్యాలను నిర్ద్వందంగా ఒక కాలపరిమితిలో సాధించటం.
- ఈ దిశగా సామాజిక మార్పునకు మా ప్రభుత్వం ఉభయతారకంగా పరస్పర అనుసంధాన పద్ధతిలో పనిచేయాల్సిన ఆవశ్యకతను గుర్తించింది. ఈ సంవిధానాలతో సూర్యోదయ ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యంగా, సుసంపన్నంగా, పోటీతత్వంతో, ఆనందదాయకంగా రూపొందుతుంది.
- ఒక పద్ధతి ప్రకారం మెరుగైన పాలనా సేవలతో వ్యవస్థను, ప్రజోపయోగకరంగా తీర్చిదిద్దటం, గుణాత్మకమార్పు తేవటం ధ్యేయం.
- ఆనందమయ సమాజం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక తారకమంత్రం కనిపెట్టింది. అదే **VIADUCT.**

**V**ision

**I**nnovation

**A**ccountability

**D**igitation

**U**berisation

**C**onvergence and Technology

**T**ransformation *simply* **VIADUCT**

- ఈ కొత్త  అన్ని స్థాయిలలో ప్రభుత్వ కార్యనిర్వాహక వ్యవస్థ ఈ కొత్త విధానంతో ప్రజలకు సులభ పద్ధతిలో మెరుగైన సేవలు అందించేందుకు తోడ్పడుతుంది.

## విజన్ (దార్శనికత)

- 2014లో రాష్ట్ర పునర్విభజన తర్వాత సూర్యోదయ ఆంధ్రప్రదేశ్‌ను  పునాదుల నుంచి పునర్నిర్మాణానికి ఒక దార్శనిక పత్రాన్ని రూపొందించుకున్నాం.
- అందులో స్పష్టం చేసుకున్నట్లు 2022 కల్లా రాష్ట్రాన్ని దేశంలో మొదటి 3 అగ్రగామి రాష్ట్రాలలో ఒకటిగా, 2029 నాటికి దేశంలో నెంబర్-1గా, 2050 వరకు ప్రపంచ పెట్టుబడులకు ఉత్తమ గమ్య స్థానంగా తీర్చిదిద్దాలని సంకల్పం తీసుకున్నాం.
- ఇందుకు అనుగుణంగా 2019-24లో  క్షేత్రస్థాయిలో జిల్లాల అభివృద్ధికి, గ్రామాలు/వార్డుల అభివృద్ధికి దిశానిర్దేశం చేసే విజన్ కార్యచరణ ప్రణాళికలను రూపొందించుకున్నాం.

## ఇన్నోవేషన్ (ఆవిష్కారాలు)

- ఉత్తమ పరిష్కారాలకు వినూత్న ఆవిష్కారాలు. మార్కెట్లకు,  ప్రభుత్వానికి, సమాజానికి కొత్తగా అవసరాలు ఏర్పడ్డాయి. అలాగే ప్రస్తుత అవసరాలూ తీరాలి.  ఇందుకు నాణ్యమైన ఉత్పత్తులు, ఉత్తమ సేవలు, సాంకేతికత లేక వాణిజ్య నమూనాలు కావాలి. ఈ దిశగా లక్ష్య సాధనకే ఆవిష్కారాలు.
- అన్ని రంగాలలో ఆవిష్కారాలను ప్రోత్సహించేందుదకు 'ఇన్నోవేషన్ సొసైటీ'ని నెలకొల్పింది. అంకుర పరిశ్రమలు, ఉత్పాదక పరిశ్రమలు, వైద్య, ఆరోగ్య, విద్యారంగాల్లో నవ్యావిష్కారాలకు ప్రభుత్వం చేయూతను అందిస్తోంది. వి
- భజన తర్వాత చేతిలో పైసా లేని సమయంలో  రాజధాని అమరావతి నిర్మాణానికి రైతులను ఒప్పించి భూ సమీకరణ ఒక నవ్యాలోచన.

- పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయం, పట్టిసీమ, మరోవైపు  పంటపొలాల్ పైర్లను ఆశించే చీడపీడల నిర్మూలనకు డ్రోన్ల ద్వారా క్రిమి సంహారక మందులను జల్లడం ఇవన్నీ కొత్త ఆలోచనలే. ఆచరణలో పెట్టి అద్భుతాలు సాధిస్తున్నాం.

## అకౌంటబిలిటీ (జవాబుదారీతనం)

- ప్రజా ప్రభుత్వం పరిపాలనలో ప్రతి అంశంలో పారదర్శకత, జవాబుదారీ తనంతో కూడిన విధానలను అవలంబిస్తోంది. ప్రభుత్వం వేసే ప్రతి అడుగు, చేసే ప్రతిపనీ అంతిమంగా ప్రజల్లో పరిపాలనపై అత్యధిక సంతృప్తి తీసుకురావడమే.
- అందుకే ప్రభుత్వం ప్రజలకు, సంస్థలకు అందించే ప్రతి సేవను తన బాధ్యతగా భావిస్తోంది. ఈ బాధ్యతను నిర్వర్తించడానికే ప్రజలందరికీ సేవలు అందుబాటులో ఆన్‌లైన్ లో లేదా ఒక పబ్లిక్ డొమైన్ లో ఉంచడం జరిగింది.
- ప్రభుత్వ యంత్రాంగం విధులు, చేపట్టిన బాధ్యతలు సజావుగా నిర్వర్తిస్తూ, సకాలంలో సేవలు అందించడానికే పబ్లిక్ డొమైన్ లో ఉంచాం.

## డిజిటైజేషన్ (Dizitisation)

- ఫైళ్లను డిజిటలైజ్ చేసి, సమాచారాన్ని పూర్తిగా ఆన్‌లైన్‌లో ఉంచడం. అవసరానికి అనుగుణంగా సమాచారాన్ని మళ్లీ తిరిగి పొందేందుకు సెర్చింగ్‌కు వీలుగా ఈ విధానం. పేపర్ లెస్ పరిపాలనలో అంతర్భాగం. డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ నుంచి డిజిజల్ ఇన్నోవేషన్‌కు మార్గం వేశాం.
- పరిపాలనకు మా ఇది తొలి అడుగు. ఎల్.ఇ.డి విద్యుత్తుదీపాల ఏర్పాటు,  ‘భూధార్’, ‘మీ భూమి’లాంటి వెబ్‌సైట్లలో,  డ్యాష్ బోర్డులో సమగ్ర సమాచారాన్ని అందుబాటులో ఉంచాం. కొత్తగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైబర్ నెట్ కార్పొరేషన్ ఏర్పాటు చేశాం.

- పాలనకు అవసరమైన విషయ పరిజ్ఞానం, వివిధ అంశాలపై ఎప్పటికప్పడు తాజా సమాచారం కోసం 'ఏపీ కాంటెంట్ కార్పొరేషన్ ఏర్పాటుచేశాం. కాంటెంట్ కార్పొరేషన్ ద్వారా వివిధ ప్రభుత్వ విభాగాల సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాం.

## వూబరైజేషన్ (Uberisation)

- ఒక నెట్ వర్క్‌గా ఏర్పడి ఉన్న వనరులు, మానవ వనరులను సద్వినియోగం చేసుకోవటం. సమర్ధంగా ఉపయోగించుకోవటం. వ్యర్ధంలోనే అర్ధం కనిపెట్టి ఆవుపేడను ఇంధనంగా, ఎరువుగా మార్చేందుకు సేకరణలో సాయం.

- వ్యవసాయ యంత్ర పరికరాలను సమిష్టిగా ఉపయోగించుకుని ప్రతి ఒక్క రైతూ లబ్ధిపొందడానికి వూబరైజేషన్ అనే కొత్త కాన్సెప్ట్‌ను ప్రవేశపెట్టాం. ట్రాక్టర్లు, తక్కువ ధరకు లభ్యమయ్యే యంత్రాలు, యంత్రాల సేవలు అందరికీ అందుబాటులో ఉంచుతూ సాయపడుతున్నాం.

- 108– అంబులెన్సులు, ప్రకృతి సేద్యంలో ఒక ప్రధాన అంశమైన వర్మికంపోస్టు తదితర రంగాల్లో ఇప్పటికే వూబరైజేషన్ తీసుకొచ్చాం. వూబరైజేషన్ ప్రధానోద్దేశం అందుబాటులో ఉన్న వనరులను అందరూ తక్కువ వ్యయంతో ఉపయోగించుకోవటం, ఎక్కువ ప్రయోజనం పొందటం. అత్యధిక ప్రాంతాలకు విస్తరించడం.

## కన్వర్జెన్స్ (*Convergence*)

- వనరులను, మానవ వనరులను పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవటానికి కన్వర్జెన్స్ విధానాన్ని అనుసరిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ప్రభుత్వంలోని 24 విభాగాలు కలసి పనిచేస్తూ, నిధులను ఎక్కడ అవసరమైతే అక్కడ వెచ్చించేందుకు వీలుగా ఏకీకృత విధానం (Convergence) అమలు.

- నరేగా సెర్ప్ (MGNREGS, SERP) తమకున్న సంపత్తితో కన్వర్జెన్స్‌తో అనేక పథకాలను సమర్ధంగా అమలు చేస్తున్నాయి. పేదరికంలో ఉన్న కుటుంబాలను స్వయం సహాయక సంఘాలుగా తీర్చిదిద్ది కన్వర్జెన్స్ ద్వారా వారి ఆదాయం పెంచడానికి నాబార్డు సహకారం అందిస్తోంది.

- యూజర్ గ్రూప్స్ లో పరిణామక్రమానికి అనుగుణంగా మార్పుతేవడానికి ప్రభుత్వ స్వయం సహాయక సంఘాల సేవలను ప్రోత్సహిస్తోంది. డిమాండ్ అందించే సేవలలో స్వయం సహాయక సంఘాలను భాగస్వాములను చేస్తున్నాం.

టెక్నాలజీ/ట్రాన్స్‌ఫార్మేషన్ (Technolog/Transformation)

- ఆనందదాయకమైన, ఆరోగ్యవంతమైన, పోటీతత్వంతో కూడిన సమాజం ఏర్పడాలి. ఈ ఆశయ సాఫల్యానికి సోపానంగా టెక్నాలజీని ఉపయోగిస్తున్నాం. టెక్నాలజీతో ట్రాన్స్‌ఫార్మేషన్. అంటే సాంకేతికతతో సామాజిక మార్పు.

- ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్ (IOT), బ్లా చెయిన్, రోబోటిక్స్ ద్వారా డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్. అధునాతన టెక్నాలజీని అభివృద్ధికి సోపానంగా మలచడానికి రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (RTGS), E–ప్రగతి వేదికల సేవలను, సాయాన్ని ఉపయోగించుకుంటున్నాం.

- వయాడక్ట్ (VIADUCT) అభివృద్ధి మంత్రం. ఈ అభివృద్ధిమంత్రంతో యంత్రాంగం పనిచేస్తే అద్భుత ఫలితాలు వస్తాయి. విదేశాలు అభివృద్ధిలో ముందుకు వెళుతుంటే ఇన్నాళ్లూ మనదేశం వాటిని అనుసరించలేక, ఒక విజన్ లేక, వనరులున్నా వినియోగించుకునే సమర్ధ నాయకత్వాలు లేక వెనుకబడిపోయింది.

- దార్శినికత, ఆవిష్కారాలు, జవాబుదారీతనం, డిజిటైజేషన్, వ్యూబరైజేషన్, కన్వర్జెన్స్, మార్పునకు సోపానంగా టెక్నాలజీ.. ఈ కాన్సెప్ట్‌తో యంత్రాంగం పనిచేస్తే చేస్తే ఏదీ అసాధ్యం కాదు. అసాధ్యాలు సుసాధ్యమవుతాయి. వెనుకబాటుతనం, వెనుకంజ అనే మాటలే ఇక వినపడవు.

జై హింద్..జై జన్మభూమి